నేడు బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికలు

ప్రజాశక్తి-కాకినాడ

అమరావతి ఛాంపియన్‌షిప్ కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అండర్-22 వయసు గల పురుషులు, మహిళలు స్థానిక జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా ప్రాంగణంలో నిర్వహించబడు బాస్కెట్ బాల్ జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనుటకు ఆశక్తి గల క్రీడా కారులు ఈ నెల 21న మధ్యాహ్నం 3 గంటలకు ఈ క్రింద తెలిపిన పత్రాలతో హాజరు కావాలని జిల్లా క్రీడాభివృద్ధి అధాకారి బి.శ్రీనివాస కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమతోపాటు పుట్టిన తేది ధ్రువపత్రం (22 సం.లు. 22 సం.లు లోబడి వయసు గల వారు అర్హులు), ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ ఫొటొస్ తీసుకొని రావాలని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఆ ప్రకటనలో తెలిపారు.

వికలాంగులకు పె(టె)న్షన్

- వికలాంగులపై ప్రభుత్వం చిన్న చూపు
- తొలగింపునకు నోటీసులు
- ఆవేదనలో బాధితులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

గొల్లప్రోలు 15 వార్డు కొత్తపేటకు చెందిన మాడాబత్తుల బాబూరావుకు చిన్నతనం నుంచి రెండు కళ్లూ కనబడవు. ఆయనకు 55 సంవత్సరాలు, ఏ పనీ చేసుకోలేడు. పెన్షన్ సొమ్ము పైనే ఆధారపడి జీవిస్తున్నాడు. ఇప్పుడు ఆయనకు 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉందని పెన్షన్ తొలగిస్తున్నట్టు అధికారులు నోటీసులు జారీ చేశారు. పిఠాపురం 1వ వార్డుకు చెందిన వై.నాగమణికి చిన్నతనం నుంచీ మాటలు సరిగా రావు. మాటలు రావడం లేదని భర్త కొన్నేళ్ల క్రితం ఆమెను విడిచిపెట్టి వెళ్ళిపోయాడు. ప్రస్తుతం ఒంటరిగానే జీవిస్తుంది. కొన్నేళ్లుగా పెన్షన్ సొమ్ములతోనే ఆమె సొమ్ములతోనే జీవిస్తోంది. ఇప్పుడు అధికారులు అనర్హత పేరుతో నోటీసులు జారీ చేశారు. ఏం చేయాలో అర్థం కాక ఆమె అధికారుల చుట్టూ తిరుగుతోంది. ఇలా జిల్లాలో అనేకమందికి అధికారులు నోటీసులు జారీ చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ సొమ్మును పెంచామని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం ఇప్పుడు అదే పెన్షన్లను ఏరివేస్తూ అర్హులకు అన్యాయం చేస్తోంది. పెన్షన్ సొమ్ము పైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల ఆర్థిక భరోసాను దెబ్బ తీస్తోంది. ఇప్పటికే జిల్లాలో వేలాదిమందికి వికలాంగుల పెన్షన్ కింద అనర్హత నోటీసులు జారీ అయ్యాయి. నోటీసులు అందుకున్న వికలాంగులు తమ సమస్య పరిష్కారం కోసం మండల కార్యాలయాలు, మున్సిపాలిటీల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. 40 శాతం కంటే ఎక్కువ అర్హత ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, సదరం ధ్రువీకరణ పత్రం తీసుకొచ్చి అందజేయాలని అధికారులు బాధితులకు బదులిస్తున్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో పలువురు వికలాంగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాకినాడ జిల్లాలో ఒఎపి, వితంతువులు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు, కల్లుగీత, చేనేత, ఆరోగ్య సిబ్బంది, చెప్పులు కుట్టేవారు, డప్పు కళాకారులు, సికెడియు ప్రైవేటు, అభయహస్తం, ట్రాన్స్‌జెండర్స్, కళాకారులు, సైనిక్ వెల్ఫేర్ పెన్షన్లు మొత్తంగా 2,73,065 మందికి రూ.118 కోట్ల 27 లక్షలు పెన్షన్లు ప్రతి నెలా జిల్లాలో పంపిణీ చేస్తున్నారు. వీరిలో మంచానికే పరిమితమైన రూ.15 వేల పెన్షన్ అందుకుంటున్న వారు 311, అన్ని రకాల వికలాంగులు పెన్షన్లు రూ.6 వేలు తీసుకుంటున్న వారు 34,980 మంది ఉన్నారు.

పరిశీలన పేరుతో తొలగింపు

ఒకవేళ అర్హత ఉంటే సదరం ధ్రువీకరణ తీసుకొచ్చుకోవాలని, ఆ తర్వాతే పెన్షన్ పునరుద్ధరిస్తామంటూ అధికారులు చెప్పుకొస్తున్నారు. దీంతో ఆగస్టు నెల వరకూ పెన్షన్ అందుకున్న లబ్ధిదారులకు వచ్చే నెల నుంచి నిలిచిపోనుంది. 85 శాతం పైన డిజేబిలిటీ ఉండి మంచానికే పరిమితమైన వారికి ప్రభుత్వం రూ.15 వేలు పెన్షన్ ఇస్తోంది. వారిలో ఇటీవల పరిశీలించగా 85 శాతం కంటే తక్కువ 40 శాతం కంటే ఎక్కువ డిజిబులిటీ ఉందనే పేరుతో 57 మందికి రూ.6 వేలు పెన్షన్‌కు మార్పు చేశారు. అనర్వత పేరుతో జిల్లాలో 4,222 మందికి ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. వీరి పెన్షన్లను తొలగించే అవకాశం ఉంది. అయితే వీరిలో చాలామంది అర్హత ఉన్నా సరే నోటీసులు అందుకున్నారు. దీంతో అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. నోటీసులు ఇచ్చిన వారిలో 60 ఏళ్లు పైబడిన వారు 348 మంది ఉండగా వారికి రూ.4 వేలు ఇచ్చే ఓఎపి పెన్షన్లుగా మార్పు చేసారు.

పెన్షన్ నిలిపివేస్తూ నోటీసు ఇచ్చారు

కొన్నేళ్లుగా జీవితాంత శారీరక వికలాంగుడుగా జీవిస్తున్నాను. అధికారులు 53 శాతం వైకల్యం ఉందంటూ ధ్రువీకరణ పత్రం కూడా ఇచ్చారు. కానీ ప్రభుత్వం నా పెన్షన్ నిలిపివేస్తూ నోటీసు ఇచ్చింది. మళ్లీ ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని చెబుతున్నారు. ఇప్పుడు ఏం చేయాలో అర్థం కావడం లేదు. పెన్షన్ సొమ్ముపైనే ఆధారపడి జీవిస్తున్నాను.

- కెవిపి.సత్యనారాయణ, విరవ, పిఠాపురం మండలం.

రెండు కళ్లూ కనిపించవు

నాకు చాలా కాలం నుంచి రెండు కళ్లూ కనిపించవు. పెన్షన్ సొమ్ము పైనే ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. నాకు కూడా అధికారులు నోటీసులు ఇచ్చారు. పెన్షన్ పునరుద్ధరించాలని మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాను.

- కోనేటి సూర్యారావు, చెందుర్తి, గొల్లప్రోలు మండలం.

పెన్షన్లను పునరుద్ధరించాలి

అన్హరత పేరుతో జిల్లాలో వందలాదిమంది పెన్షన్లను తొలగించేందుకు అధికారులు నోటీసులు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పూనుకోవడం తగదు. తక్షణమే తొలగించిన పెన్షన్లు అన్నింటినీ పునరుద్ధరించాలి. లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా చూడాలి.

- కరణం ప్రసాదరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి.

సిఎం పర్యటనా ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

ఈ నెల 23న సిఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఎస్‌పి బిందు మాధవ్, ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, జెసి రాహుల్ మీనా, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో కలిసి సిఎం పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. హెలిపాడ్, ప్రజా వేదిక, పి-4, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించారు. జి.రాగంపేట రహదారిలోని హెలిపాడ్‌కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం, కొండయ్యపేటలోని గృహాలను, పూర్ణ కళ్యాణ మండపం, తదితర ప్రదేశాలను ఆయన అధికారులతో పరిశీలించారు. కలెక్టర్ వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, ఆర్‌డిఒ కె.శ్రీరమణి, ఎస్.శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, డిఎస్‌పి శ్రీహరి రాజు ఉన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

భవన కార్మిక సంఘం సభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గంపేట

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభల పోస్టర్‌ను టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ బుధవారం ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను సిఎం చంద్రబాబుకు విన్నవించేందుకు పెద్దాపురం పర్యటనలో అవకాశం కల్పించాలని ఆ సంఘం జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ ఎంఎల్ఎను కోరారు. వెంటనే ఆయన జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలికి ఫోన్ చేసి ఆయనతో చర్చించారు. అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, రాజ్ కుమార్ మాట్లాడుతూ 2020లో జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అప్పటినుండి ఏ ప్రమాదంలో కార్మికుల చనిపోయినా కార్మికుని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు పథకాలు అమలులోకి వస్తే కొంతమేర కార్మికుల ప్రయోజనాలు నెరవేరుతాయని, తక్షణం సంక్షేమ బోర్డు అమలకు ఆటంకంగా ఉన్న ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, బోరా సత్తిబాబు, కొల్లి సత్తిబాబు, కెంగం దుర్గాప్రసాద్, వైస్ కెంగం బుజ్జి, జనపరెడ్డి రమణ, పైడి యేసు, రామచంద్రపురం సత్తిబాబు, ఈర్లు శ్రీను, నగమళ్ల అన్నవరం పాల్గొన్నారు.

సిఎం పర్యటనను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 23న సామర్లకోటలో సిఎం చంద్రబాబు పర్యటనను పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. బుధవారం టిడిపి పట్టణ కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం పర్యటన విజయంతానికి పార్టీ నాయకులు కార్యకర్తలు, ముఖ్య నాయకులు క్యాడర్ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఎలిఫెంట్ సభ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రాజా సూరిబాబు రాజు, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ మోహన్, గోలి దొరబాబు, గుమ్మళ్ల రామకృష్ణ, తోటకూర శ్రీనివాస్, ముసిరెడ్డి శ్రీరాములు, పైన్ని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న డిసిసిబి చైర్మన్ బాబు

పిఎంసి హెచ్‌ఎంలకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-శంఖవరం

పిఎంసి పాఠశాలల ఫేజ్-1, ఫేజ్-2 పరిధిలోని హెచ్‌ఎంలకు రెండు రోజులు పాటు ఓరియంటేషన్ శిక్షణా తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం అన్నవరం వన్ రిసార్ట్స్‌లో సర్వ శిక్షాభియాన్ అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ పి.వేణుగోపాలరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తొలిరోజు ఆర్‌జెడి నాగమణి మాట్లాడుతూ పిఎంసి పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా అభివృద్ధి చేయాలని, దీనికి పాఠశాలల హెచ్‌ఎంల కృషి ఎంతో అవసరమని ఆమె తెలిపారు. పిఎంసి పాఠశాలలు మిగిలిన పాఠశాలలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనతో పాటు, వాటిని గ్రీన్ స్కూల్స్‌గా అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిని వివరించారు. ప్రతి హెచ్‌ఎం పాఠశాలలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, లెర్నింగ్ అవుటకమ్స్‌ను సాధించడం ద్వారా విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌కు కృషి చేయాలన్నారట. కాకినాడ డిఇఒ పిల్లి రమేష్, ఎపిసి పి.వేణుగోపాలరావు మాట్లాడుతూ పిఎంసి పాఠశాలలు సమాజానికి దిక్సూచిగా నిలవాలన్నారు. పిఎంసి పాఠశాలలు సమాజం దృష్టిని ఆకర్షించే విధంగా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో కోర్సు కో ఆర్డినేటర్, ఎఎంఒ వి.జగన్‌మోహన్ మాట్లాడుతూ కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 192 మంది పిఎంసి పాఠశాలల హెచ్‌ఎంలకు రెండు రోజుల ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణా తరగతులకు హాజరయ్యే వారికి అన్ని మౌలిక వసతులూ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంఇఒలు ఎస్.వెంకటరమణ, పి.రాంబాబు, గౌరీశంకర్, సుబ్రహ్మణ్యం, ఆర్.శ్యామసుందరరావు, అశోక్‌బాబు మాట్లాడారు.

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌జెడి నాగమణి

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలంలోని ఇంజరం 11 కెవి హెడ్ క్వార్టర్ ఫీడర్ పరిధిలో వార్షిక మరమ్మత్తుల నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ శాఖ ఇఇ ఎన్.ఉదయ్ భాస్కర్ తెలిపారు.ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ సరఫరా అంతరాయము కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సైన్స్ ప్రయోగశాలకు విశేష స్పందన

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు

పెద్దాపురం రామారావుపేటలోని ఎటిసి సైన్స్ సెంటర్లో సైన్స్ ప్రయోగశాలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ అన్నారు. బుధవారం కాకినాడ విద్యాంజలి స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు భౌతిక, రసాయన శాస్త్రాల పాఠ్యాంశాలకు సంబంధించి అనేక ప్రయోగాలు చేయడంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని ఆయన తెలిపారు. తమ పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలను ప్రయోగాల ద్వారా స్వయంగా తెలుసుకోవడంతో విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఎరువులు సకాలంలో అందేలా చర్యలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

జిల్లాలోని రైతాంగానికి ఎరువులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టినట్లు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. బుధవారం ఆయన తాళ్లరేవు సొసైటీని సందర్శించారు. ఈ సందర్భంగా తాళ్లరేవు సొసైటీ అధ్యక్షులడు విల్ల వీర, సిఇఒ మోహన్, చైర్మన్ తుమ్మల బాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సొసైటీకి పక్కా భవనం నిర్మించడానికి సహకరించాలని అధ్యక్షులు వీర కోరిన మీదట నిర్మాణ స్థలాన్ని ఆయన పరిశీలించారు. రైతాంగానికి ఎరువుల కొరత నివారణకు కేంద్ర సహకారంతోపాటు మార్క్ ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లచ్చిపాలెం కోరంగి సొసైటీ అధ్యక్షులు మోపురి రెడ్డి నాయుడు, కొప్పిశెట్టి బాబి, రైతులు పెన్మెత్స వర్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, గుద్దటి జమ్మి, రోళ్ల చక్రవర్తి, సొసైటీ సిబ్బంది సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో విదేశీ ప్రతినిధులు

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలను జాంబియా దేశానికి చెందిన విద్యావేత్తలు సందర్శించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. జాంబియాలోని ఆఫ్రికన్ నేషన్స్ ప్రాస్పెరిటీ ఫండ్ అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు డాక్టర్ ట్రెస్‌ఫోర్డ్ చోంబా, జాంబియా రుణాలు, స్కాలర్‌షిప్‌లు ప్రిన్సిపల్ ఆఫీసర్ కారోల్ కపేసా ముషోట, ఆఫ్రికన్ యూనియన్ ఎడ్యుకేషన్ పార్టనర్‌షిప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆలిస్ కెపెసా కళాశాలను సందర్శించారు. కళాశాలకు వచ్చిన నాక్ ఎ ప్లస్ ప్లస్ గ్రేడ్‌తో పాటు, అటానమస్ స్టేటస్‌ను తెలుసుకుని అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడును అభినందించారు. కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్ ల్యాబ్‌లను, ప్లేస్‌మెంట్ సెల్, మత్స్య, జీవ రసాయన శాస్త్ర ప్రయోగశాలలను, గ్రంథాలయాన్ని, ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న విదేశీ విద్యార్థుల విషయాలను తెలుసుకుని అభినందించారు. ఈ సందర్భంగా జాంబియా విద్యా ప్రతినిధుల బందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి మూర్తి, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ కో ఆర్డినేటర్ జాఫర్ పాల్గొన్నారు.

ఆదిత్యను సందర్శించిన జాంబియా ప్రతినిధులు

కాకినాడ జిల్లాకు నాయకర్ పేరు పెట్టాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

కాకినాడ జిల్లాకు మల్లాడి సత్యలింగం నాయకర్ పేరు పెట్టాలని అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షుడు వైదాడి నూకరాజు ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. వేలాది ఎకరాలు పేద విద్యార్థుల అభివృద్ధి కోసం దానం చేసిన మహాదాత పేరును కాకినాడ జిల్లాకు పెట్టాలని నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వాడ్రేవు వీరబాబు, మల్లాడి వరదరాజు, పెసింగి ఈశ్వరరావు, అంగాడి తాతారావు, మల్లాడి వీరబాబు, చెక్కా శివయ్య పాల్గొన్నారు.

పంట బీమా నమోదు గడువు పొడిగింపు

ప్రజాశక్తి -కరప

ఈ ఖరీఫ్‌కు సంబంధించి ప్రధానమంత్రి పసల్ బీమా యోజన కింద రైతుల నమోదు గడువు ప్రభుత్వం పెంచిందని మండల వ్యవసాయ అధికారి సత్య తెలిపారు. ఇంతకు ముందు నిర్ణయించిన తేదీకి బదులుగా, ఆగస్టు 30, 2025 వరకు రైతులు నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. పంట రుణం (అప్పు) తీసుకున్న రైతులు, తమ సొసైటీ లేదా రుణం పొందిన సంబంధిత బ్యాంక్ ద్వారా బీమా ప్రీమియం చెల్లించే వచ్చునని, ప్రీమియం రేటు ఎకరానికి రూ. 760, హెక్టారుకు రూ. 1,900. పంట రుణం లేని రైతులు కూడా ఈ యోజనలో భాగమవ్వవచ్చని సూచించారు.

కార్టూ'నిజం'

రాష్ట్రంలో రోజుకు 18 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం

శ్మశాన వాటికను పరిశీలిస్తున్న ఈశ్వరరావు తదితరులు

శ్మశాన వాటికకు సిసి రోడ్డు నిర్మించాలి

ప్రజాశక్తి -తాళ్లరేవు

గిడ్లవారి పేట, రెడ్డివారి పేటకు చెందిన శ్మశాన వాటికకు సిసి రోడ్డు నిర్మించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు కోరారు. శ్మశాన వాటికకు వెళ్లే రహదారిని బుధవారం గ్రామస్తులతో కలిసి ఈశ్వరరావు పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్‌సి, బిసిలకు చెందిన ప్రజలకు ఏకైక మార్గంగా ఉన్న శ్మశాన వాటిక రహదారి నడవడానికి వీలులేని పరిస్థితిలో బురదమయంగా మారిందన్నారు. దీంతోపాటు పరిసర గ్రామ పరిసర ప్రాంత రైతులకు ఇదే మార్గం అన్నారు. ఈ రహదారిని నిర్మించాలని అనేకసార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలిపారు. ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, కూటమి నాయకులు స్పందించి ఉపాధి నిధులతో ఈ రహదారి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చల్లా సంతోష్ కుమార్, కొమ్మాబత్తుల శ్రీనివాసరావు, రెడ్డి లోవరాజు, పులుమాటి అప్పారావు, జక్కల ఏడుకొండలు, ఇసుకపట్ల శ్రీనివాసరావు, పండు అనంతలక్ష్మి, ఇసుగుపట్ల లక్ష్మి, తోకల ధనలక్ష్మి, అల్లంపల్లి సత్తమ్మ పాల్గొన్నారు.

హైస్కూల్లో మాట్లాడుతున్న ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు

లక్ష్మీపతిపురం హైస్కూల్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- తాళ్లరేవు

గాడిమొగ పంచాయతీ లక్ష్మీపతిపురం హైస్కూల్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. పాఠశాలలో అంగాడి కన్నయ్య, ధనలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అంగాడి తాతారావు నిర్మించిన సరస్వతీదేవి విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం హెచ్‌ఎం గోవిందరాజు అధ్యక్షతన నిర్వహించిన సభలో మాట్లాడారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తాతారావు దంపతులను ఎంఎల్ఎ సత్కరించారు. రిలయన్స్ సంస్థ సహకారంతో అదనపు గదులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. గాడిమొగ సర్పంచ్ కామాడి గోవలక్ష్మి, ఉప సర్పంచ్ కొక్కిలిగడ్డ లోకేష్, హైస్కూల్ చైర్మన్ చెక్క శివయ్య, నాయకులు మల్లాడి వరదరాజు, మల్లాడి వీరబాబు, రేకాడి రాంబాబు, మల్లాడి గంగాధర్ రావు. ఎంఇఒలు మంగయమ్మ, ఉమ, ఉపాధ్యాయులు లక్ష్మాజీ, వెంకన్న, టిల్లపూడి నాగేశ్వరరావు, కట్ట త్రిమూర్తులు, ధూళిపూడి బాబీ, టేకుమూడి లక్ష్మణరావు, పెసింగి ఈశ్వరరావు, లంకే నూకరాజు, నడింపల్లి వినోద్, ఉంగరాల బూరిబాబు పాల్గొన్నారు.

ప్రయాణికులతో కిక్కిరిసిన ఆర్‌టిసి బస్టాండ్

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ బుధవారం ప్రయాణికులతో కిక్కిరిసింది. మహిళలకు ఫ్రీ బస్సును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంతో రద్దీ పెరిగింది. ఆర్‌టిసి బస్సులు మహిళలతో నిండిపోతున్నాయి. ఏ బస్సులో చూసిన మహిళలే అదికంగా ఉంటున్నారు. ఇలా మహిళ ప్రయాణికులు ఎక్కువయ్యారు. దానికి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాల్సి ఉండగా యాజమాన్యం పెంచడం లేదు. దీంతో కాంప్లెక్స్‌లు ప్రయాణికులతో కిక్కిరిస్తున్నాయి.

భీమేశ్వరాలయంలో ఎన్‌ఆర్‌ఐ పూజలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్‌ఆర్‌ఐ వింగ్ గ్లోబల్ కో ఆర్డినేటర్ ఆలూరు సాంబశివరెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో ఆలయంలో భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయానికి ఆలయ ఇఒ బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఆయన వెంట ఆవాల లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, సేపేని సురేష్ ఉన్నారు.

నేరాలు ఘోరాలు

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మహిళ మెడలో బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేశాడు. వివరాలు ఇవి.. ద్రాక్షారామం గ్రామానికి చెందిన తంగిరాల జయ సంతోషి విష్ణు ప్రియ వెంకటాయపాలెం గ్రామంలో వున్న లిటిల్ రోజ్ స్కూల్ నందు హెచ్ఎంగా పనిచేస్తోంది. ఆమె తన విధులు ముగిం చుకొని బుధవారం సాయంత్రం తన స్కూటీపై ఇంటికి వెళు తోంది. ఆ సమయంలో ద్రాక్షారామ సబ్ రిజిస్టర్ ఆఫీసు దాటిన తరువాత వెనుక నుంచి ఎవరో గుర్తు తెలియని ఒక వ్యక్తి మోటార్ సైకిల్‌పై వచ్చి ఆమె మెడలో వున్న ఆరు కాసుల బంగారు పుస్తెల తాడుని లాక్కొని వెళ్లిపోయాడు. దీనిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ద్రాక్షా రామ ఎస్ఐ ఎం.లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామానికి చెందిన రాగిరెడ్డి శ్రీనివాసరావు మంగళవారం రాత్రి నుంచి కనబడం లేదని అతని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఎస్ఐ కె.నరేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాసరావుకు ఇద్దరు కుమారులు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. ఏడాది క్రితం గుండె వ్యాధి నిమిత్తం స్టంట్ వేశారు. మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో రాజమహేంద్రవరం వెళ్లి సరుకులు తీసుకొస్తానని చెప్పి బయటకు వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో అతని అన్న రాగిరెడ్డి ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అతని ఆచూకీ తెలిస్తే 9440796662, 9154875597లకు తెలియ చేయాలని కోరారు.

పేకాడుతున్న ఏడుగురి అరెస్ట్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని గ్రామాల్లో బుధవారం పోలీసులు పేకాట శిబిరాలపై విస్తృత దాడులు నిర్వహించారు. ఆత్రేయపురం గ్రామ శివారులో ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి రూ.6,200 స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురి వ్యక్తులపై కేసు నమోదు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రావులపాలెంలో మరో 8 మంది అరెస్ట్..

రావులపాలెం మండలంలోని కొమరాజులంకలో పేకాట శిబిరంపై దాడి చేసి బుధవారం ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కెవి.రమణారెడ్డి తెలిపారు. విశ్వసనీయ సమాచారంతో పేకాట శిబిరంపై సిబ్బందితో దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ 13,500 స్వాధీనం చేసుకుని కేసునమోదు చేశామన్నారు.

గంజాయి కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-రౌతులపూడి

గంజాయి రవాణా కేసులో పరారీలో ఉన్న రౌతులపూడికి చెందిన గండేపల్లి దుర్గాప్రసాద్‌ను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. రౌతులపూడి శివారు మరిడమ్మ ఆలయం వద్ద అతడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

బస్సు దిగుతుండగా మహిళకు ప్రమాదం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద బస్సు దిగుతున్నప్పుడు జరిగిన ప్రమాదంలో మహిళ కాలు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలానికి చెందిన రేవాడ రాజేశ్వరి కాంప్లెక్స్ వద్ద తుని బస్సు నుంచి దిగే క్రమంలో ప్రమాదవశాత్తు పడిపోయింది. ఆమె కాలి పైనుంచి బస్సు చక్రం ఎక్కింది. ఆమె కాలు నుజ్జునుజ్జు అయ్యింది. ప్రమాదం జరిగి గంట గడిచినా అంబులెన్స్ రాకపోవడంతో ఆమె కుమార్తె లబోదిబో మంటూ ఏడ్చింది. స్థానిక సొసైటీ డైరెక్టర్ పాలిశెట్టి సతీష్, కాంప్లెక్స్‌లోని మరో వ్యాపారి చొరవతో ఆసుపత్రికి పంపించారు.

సారాతో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-రౌతులపూడి

రౌతులపూడి గ్రామ శివారు ఏలేరు కాలువ వద్ద సారా తరలిస్తున్న రౌతులపూడికి చెందిన పోలపర్తి వెంకటరమణను బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు రౌతులపూడి ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. అతని వద్ద ఉన్న 60 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి

సారా రహిత ప్రాంతాలుగా ప్రకటన

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పట్టణంలో మూడు ప్రాంతాలను సారా రహిత ప్రాంతాలుగా ప్రకటించినట్టు తహశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖర రెడ్డి, కాకినాడ నార్త్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ కె.రామ్మోహన రావు అన్నారు. బుధవారం సామర్లకోటలోని బలుసుల పేటలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సామర్లకోట పట్టణంలో గతంలో సారా విక్రయాలకు నిలయాలుగా బ్రౌన్‌పేట, బలుసుల పేట, గాంధీ నగరం ప్రాంతాలుండగా ప్రస్తుతం పలు కార్యక్రమాల ద్వారా దానిపై ఆధారపడిన కుటుంబాలను చైతన్య పరచి వారిలో మార్పు తీసుకు రావడం ద్వారా ఆ ప్రాంతాలను సారా రహితంగా తీర్చిదిద్దినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ యడ్ల శ్రీనివాస్, కె.పద్మజ, కౌన్సిలర్లు పిట్టా సత్యనారాయణ, పాలిక కుసుమ, చంటిబాబు, ఎస్ఐ ఎంవివిబి.కుమార్, హెచ్‌సి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం చేస్తున్న ఫేస్ బుక్ సభ్యులు

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మన పెద్దాపురం ఫేస్‌బుక్ బృందం నిర్వహిస్తున్న మాతృత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫేస్‌బుక్ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ ప్రతి బుధవారం ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ వైద్య పరీక్షలు, వైద్య సేవల నిమిత్తం వచ్చే గర్భిణులకు దాతల సాయంతో పౌష్టికాహార అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. పెద్దాపురం పట్టణానికి చెందిన పాలకుర్తి రమాకామేశ్వరరావు, పద్మ దంపతుల సాయంతో 15 రకాల వంటకాలతో పౌష్టికాహార భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, వడ్డి సత్యనారాయణ, హైదర్ ఆలీ, సత్య ప్రశాంత్, దేవత రాజేష్ కుమార్, సత్య శ్రీను, జయశ్రీ, నాగలక్ష్మి, జి.ఉమాశేఖర్, పి.లక్ష్మి సహాయ సహకారాలు అందించారన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం అన్నారు. ఉత్తర కంచి ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో ఈగల్ క్లబ్స్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచీ విద్యార్థులు చెడు వ్యసనాలకు, వ్యామోహాలకు లోను కాకుండా విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలన్నారు. విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలు, బెట్టింగ్‌లు, సెల్ ఫోన్లు వినియోగించరాదన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు వచ్చేలా విద్యార్థులు మెలగాలన్నారు. ఎస్ఐ లక్ష్మీకాంతంను హెచ్ఎం సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లాలోని వికలాంగులైన విద్యార్థులకు 2025-2026 విద్యా సంవత్సరానికి ఉపకార వేతనాలను అందించనునట్టు వికలాంగుల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు ఎవై.శ్రీనివాస్ తెలిపారు. 9, 10వ తరగతి చదువుతున్న వికలాంగ విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ ఆనఖ్‌లైన్ ద్వారా https://scholarships.gov.inలో ఆగస్టు నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ చదువుతున్న వారు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ కోసం ఆన్లైన్ ద్వారా https://scholarships.gov.inలో అక్టోబర్ 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 0884-2352303 సంప్రదించాలని ఆయన సూచించారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ప్రభుత్వ ఐటిఐలో మూడో విడత ప్రవేశానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపల్ ఎల్ఆర్ఆర్.కృష్ణన్ తెలిపారు. ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, సివిల్ ట్రేడ్స్‌లో ఖాళీలు ఉన్నాయన్నారు. ఐటిఐలో చేరే అభ్యర్థులు 26 సాయంత్రం 5 గంటల్లోపు iti.ap.gov.in అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆ ప్రింట్ కాపీతోపాటు, ఒరిజినల్ సర్టిఫికెట్స్, వాటి జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో ప్రభుత్వ ఐటిఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేయించకపోతే దరఖాస్తు చెల్లుబాటు కాదన్నారు. పూర్తి వివరాలకు 9440262266, 8142345444, సంప్రదించాలని సూచించారు.

పరిశుభ్రతపై అధికారుల సూచనలు

ప్రజాశక్తి -కరప

కొరిపల్లి గ్రామ పంచాయతీల్లో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సేకరించే విధానంపై ఇఒపిఆర్‌డి సలాది శ్రీనివాసరావు సూచనలు చేశారు. బుధవారం గ్రామాల్లో అవగాహన కల్పించారు. ఇంటింటి చెత్త సేకరణ, శానిటేషన్ నిర్వహణ, ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజల అభిప్రాయాల సేకరణను సమీక్షించారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్లపై లేదా డ్రైనేజీల్లో వేయకుండా ప్రత్యేకంగా నిల్వ చేయాలని సూచిస్తూ, శాస్త్రీయంగా చెత్తను వర్గీకరించడం ద్వారా పునర్వినియోగ అవకాశాలు పెరుగుతాయని, పర్యావరణ పరిరక్షణకు ఇది తోడ్పడుతుందని పేర్కొన్నారు.

ముసలమ్మ తల్లి జాతర ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

పులిమేరులో ముసలమ్మ తల్లి అమ్మవారి జాతరను బుధవారం డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఏటిపట్టు గ్రామాలలో విశేష ప్రాచుర్యం పొందిన ఈ అమ్మ వారి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన బళ్ల వేషాలు, గరగల నృత్యాలు, జానపద కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ జాతరలో పులిమేరు గ్రామ ప్రజలతో పాటు సమీప గ్రామాలైన గోరింట, గుడివాడ, దివిలి, చంద్రమాంపల్లి, చదలాడ, ఉలిమేశ్వరం గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల నాని, బుల్లెయ్య పాల్గొన్నారు.

పింఛను పునరుద్ధరణకు అవకాశం

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలో రీవెరిఫికేషన్ చేసిన వికలాంగుల పింఛనుదారుల్లో ఎవరైనా అర్హులు ఉంటే వారి ఫించను పునరుద్ధరించుకునేందుకు మరొక అవకాశం కల్పించారని ఎంపిడిఒ కర్రి చంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల ద్వారా నోటీసులు అందిన 30 రోజుల్లోపు మండల పరిషత్ కార్యాలయంలో రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోచ్చని తెలిపారు. దరఖాస్తుదారులు దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు నకలు, సదరం సర్టిఫికెట్ నకలు, నోటీసు జత చేసి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కుట్టు శిక్షణా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ

కుట్టు శిక్షణా కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలో స్త్రీశక్తి భవన్‌లో బిసి కార్పొరేషన్ నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఎంపిడిఒ కర్రి చంద్రరావు బుధవారం తనిఖీ చేశారు. శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుట్టు మిషన్లు సరిగా పనిచేయకపోవడం వల్ల రిపేరు చేయించాల్సిందిగా మహిళలు కోరారు. రెండు నెలల నుంచి శిక్షణ ఇస్తున్న ట్రైనర్స్‌కు వేతనాలు ఇప్పించాలని కోరారు. ఈ సమస్యలను ఉన్నతాధికారులకు తెలియపరుస్తామని ఎంపిడిఒ తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

సాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చినశంకర్లపూడిలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధ్యత కుటుంబాలను తమ వంతు సహాయంగా ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని పాస్టర్ జగదీష్ అన్నారు. గ్రీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.ఐదు వేల చొప్పున ఆరు కుటుంబాలకు అందజేశారు. జగదీష్ మాట్లాడుతూ గ్రీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. గ్రీస్ ఫౌండేషన్ తరపున బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో బుర్రి శ్రీను, చనిబోయిన సత్తిబాబు, ఏనుగు వీరబాబు, బోధనపు రాంబాబు, ములికి శ్రీను పాల్గొన్నారు.


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జువ్వల

మానేపల్లి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - పెరవలి

సిపిఎం సీనియర్ సభ్యులు మానేపల్లి భాస్కరరావు కుటుంబాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జువ్వల రాంబాబు బుధవారం పరామ ర్శించారు. కానూరు అగ్రహారంలో మానేపల్లి భాస్కరరావు మంగళవారం మృతి చెందారు. ఈ నేపథ్యంలోనే ఆయన సతీమణి మానేపల్లి కృష్ణవేణి, కుమార్తెలు శేషారత్నం. విజయలక్ష్మి, కుమారులు మానేపల్లి రవిశంకర్, ప్రకాష్‌లను జువ్వల పరామర్శించారు. ఆయన మృతికి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

20 నుంచి డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాలు ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె తెలిపారు. ఈ ఆన్‌లైన్ అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ 20వ తేదీ నుంచి 26 వరకూ జరుగుతాయని అన్నారు. స్పెషల్ క్యాటగిరి వెరిఫికేషన్ 25 నుంచి 28 వరకూ ఉంటుందన్నారు. వెబ్ ఆప్షన్స్‌ను 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ అవకాశం ఉందన్నారు. సీట్ల కేటాయింపు 31వ తేదీన చేస్తామన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని వివరించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం ఒసి విద్యార్థులు రూ.400, బిసి విద్యార్థులు రూ.300, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు రూ.200 చెల్లించాల్సివుంటుందన్నారు. కళాశాల హెల్ప్ లైన్ సెంటర్‌లో విద్యార్థులు ఆన్‌లైన్ దరఖాస్తులను పెట్టుకోవచ్చని, అందుకోసం పదిమంది సభ్యులతో హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసేవారు 10వ తరగతి మార్కుల జాబితా, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, ఇంటర్మీడియట్ టిసి, ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికేట్లు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫోటోలు తీసుకురావాలన్నారు.

నిడదవోలు డిపోపై నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు ఆర్‌టిసి డిపోపై నిర్లక్ష్యం తగదని నిడదవోలు ఆర్‌టిసి డిపో సాధన కమిటీ కన్వీనర్ జువ్వల రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. నరసాపురం, తణుకు డిపోలకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులను పల్లెవెలుగు బస్సులుగా సేవలందిస్తున్నాయని, అయితే నిడదవోలు డిపో మాత్రం కాలం చెల్లిన డొక్కు బస్సులతో నిర్వాహణ చేయడం సరికాదన్నారు. నిడదవోలు డిపోకు కొత్త బస్సులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంఎల్ఎ, మంత్రి కందుల దుర్గేష్‌ను త్వరలోనే కలిసి కోరనున్నట్లు తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - గోపాలపురం

ఈ నెల 22న మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ సరఫరకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎఇ డి.శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కె.వి జగన్నాధపురం సబ్ స్టేషన్ పరిధిలో ట్రీ కటింగ్ వర్క్ నిమిత్తం జగన్నాధపురం, కోమటికుంట కరిచర్లగూడెం, నందిగూడెం, బుచ్చంపేట, రేగులగుంట, సంజీవపురం గ్రామాలకు, పరిశ్రమలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వ్యవసాయ కనెక్షన్లకు ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా చేస్తామన్నారు.

నిడదవోలులో...

పట్టణంలో గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్.నారాయణ అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ రోడ్డు పని నిమిత్తం బస్టాండు, జెండాల వీధి, ఎబిఎస్ టౌన్ హాల్ ఏరియాలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

ప్రజాశక్తి - నిడదవోలు

మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ చిన్న జిలాని, పట్టణ మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ నాగూర్, నియోజవర్గ ఎస్‌షి విభాగం అధ్యక్షులు కాకి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కన్నం పడిన పైపులైన్‌కు సైకిల్ ట్యూబ్‌తో కట్టిన వైనం

తాగునీరు కలుషితం

ప్రజాశక్తి - కడియం

కడియంలో సురక్షితమైన తాగునీరు పంచాయతీ అధికారుల తీరుతో కలుషితం అవుతోంది. స్థానిక శ్రీనగర్ కాలనీలో పైపులైన్ నిర్వహణ లోపంతో తుప్పు పట్టి తాగునీరు లీకవుతోంది. ఆ పైపునకు శాశ్వత మరమ్మతులు చేపట్టాల్సిన పంచాయతీ సిబ్బంది సైకిల్ ట్యూబ్‌ను చుట్టి నీటిని విడుదల చేస్తున్నారు. ఈ పైప్ లైన్ పలుచోట్ల డ్రెయినేజీ వెంబడి ఉంది. వర్షం వచ్చిందంటే ఈ పైప్‌లోకి వర్షపు నీటితోపాటు, డ్రెయినేజీలోని మురుగునీరు వెళ్తుంది. దీంతో తాగునీరు కాస్తా కలుషితం అవుతుంది.

వెంకన్న హుండీ ఆదాయం రూ. 1.42 కోట్లు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని ఆలయ ముఖ మండపంలో బుధవారం జిల్లా దేవాదాయ ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ పర్యవేక్షణలో లెక్కించారు. 28 రోజులకుగాను ఈ లెక్కింపులో రూ.1,42,16,807, 23 గ్రాముల బంగారం, 670 గ్రాముల వెండి తోపాటు 66 పలు దేశాల కరెన్సీ నోట్లు సమకూరాయని అధికారులు తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రాజమహేంద్రవరం

I.P.No.6/2023

మధ్య
కనుబుద్ది సునీత ...పిటిషనర్
మరియు
గెద్ద సతీష్ & 29 అదర్స్ ...రెస్పాండెంట్స్

R9. విరోతి రేవతి D/o.వెంకటరమణ, డోర్.నెం.13-79, పోస్ట్ ఆఫీసు రోడ్, RR పురం, పెందుర్తి, వేపగుంట, విశాఖపట్నం.

R16. జెట్ల సాయి S/o.వరలక్ష్మి డోర్.నెం. 36-28-18, సప్పావారి వీధి, కోటిపల్లి బస్‌స్టాండ్, రాజమహేంద్రవరం.

పై నెంబరు దావా గ్రందములో **R9, R16,** ప్రతివాదులయిన మీరు, కోర్టు ద్వారా, పోస్టలు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ, కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా కోర్టుకు రానందున మీరు **ది.01-09-2025** ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్ష మందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
సత్తి వీర రాఘవ రెడ్డి
సత్తి వీరేంద్ర రెడ్డి
అడ్వకేట్స్
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
ది.20-08-25 సెల్.9346322113

పాస్ పోర్ట్ పడిపోయినది

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం, ఇనగంటివారిపేట గ్రామం డోర్ నెంబర్ 1-52 కాపురస్తురాలు గాడి చినపాప యావన్మందికి తెలియజేస్తున్నది ఏమనగా, నా యొక్క పాస్ పోర్ట్ నెంబర్:**R 2794249, తేది 06-08-2025** న జిరాక్స్ నిమిత్తం ఇనగంటివారిపేట నుండి సీతానగరం వెళు తుండగా మార్గమధ్యంలో పాస్‌పోర్ట్ పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు.కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

గాడి చినపాప
W/o అబ్బులు, డోర్ నెం 1-52,
ఇనగంటివారిపేట, ముగ్గుళ్ళ, సీతానగరం మండలం,
తూర్పుగోదావరి జిల్లా,, పిన్ కోడ్: 533287
సెల్ : 9010641369

ఉత్తమ పురస్కార గ్రహీతలకు సత్కారం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి, శంఖవరం

కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి సిహెచ్.సుష్మ సావతంత్ర్య దినోత్సవాల్లో ఉత్తమ పురస్కారం అందుకోవడంతో కొత్తపల్లి వైద్య సిబ్బంది బుధవారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనిపట్ల అంకితభావంతో ప్రజలకు సేవ చేస్తే ఫలితం వస్తుందని ఆమె తెలిపారు

శంఖవరం అన్నవరం సత్యనారాయణ స్వామి సీనియర్ అసిస్టెంట్ పోల్నాటి లక్ష్మీనారాయణను ఉత్తమ పురస్కారం అందుకున్న నేపథ్యంలో బుధవారం స్వామివారి పల్లకి బోయిలు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. లక్ష్మీనారాయణ ఈ నెల ఆగస్టు 15న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవర్ కల్యాణ్ ద్వారా పురస్కారం అందుకున్నారు. పురస్కారాలు అందుకున్న వారిని పలువురు అభినందించారు.

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
I.A.No.408/2025, I.A.No.277/2024 in O.S. No.227/2020

Between:
Nurukurty Veera Venkata Ramana ...Petitioner/Plaintiff
and
Voleti Mallikharjuna Rao (died) & others ...Respondents/Defendants

To: Respondents:
R2: Voleti Sasikala, W/o. (Late) Voleti Mallikharjuna Rao, R/o. D.No.68-8-4/A, Ashok Nagar, Kakinada.
R3: V.S.N.R. Manoja, D/o. (Late) Voleti Mallikharjuna Rao, R/o. D.No.68-8-4/A, Ashok Nagar, Kakinada.
R4: Voleti Rasagna, D/o. (Late) Voleti Mallikharjuna Rao, R/o. D.No.68-8-4/A, Ashok Nagar, Kakinada.

పై నెంబరు పిటిషన్‌లో 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**29-08-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును. **(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

పప్పు పాపిరెడ్డి
అడ్వకేట్, కాకినాడ, సెల్: 9182605678

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
A.S.S.R.No.2258/2025
I.A. No.614/2025

Between:
Calvary Temple, Hyderabad, rep. by its Founder President **Dr. P.Satish Kumar** and others ...Petitioners
and
The CBCNC, Rep. by its Secretary & others ...Respondents

1) The Trust Association of the convention of the Baptist Churches, rep. by Chairman, **Rev. Dasari Yacob**, S/o. (late) Moses, 59 yrs., Flat No.501, Lingamurthy Central, Vuyyuru Municipality.
2) **Dasari Yacob**, S/o. (late) Moses, 59 yrs., Flat No.501, Lingamurthy Central, Vuyyuru Municipality. (Petitioners)

Please take notice that the Petitioners, has applied for appeal against the decree in I.A. in suit, and the matter was posted for your appearance on **22-08-2025** at 10 am. If you fail to appear before the Hon'ble Court the matter will be decide exparty. (By order of the Court)

PILLI SRINIVAS
N.SANJEEV KUMAR
Advocates
D.No.9-5-3, Elwinpet, Kakinada

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
E.A.No.847/2023 in E.P.No.57/2019 in O.S.No.197/2017

Between:
Kovvuri Subbareddy & another ...Petitioners
and
Yadla Surya Prakash and another ...Respondents

To:
R1: Yadla Surya Prakash,
S/o. Apparao, Business, D.No.2-187, Atchutapuratrayam Village, Pedapudi Mandal.

పై నెంబరు E.A.No.847/2023లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**29-08-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకో వలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
I.A.No.278/2025in O.S.No.401/2025

Between:-
Kadhiri Saradha **...Plaintiff/ Petitioner**
Kasarapu Durga Rao and another **...Defendants/Respondents**
To. Defendant/Respondent 2
Chodipalli Koteswara Rao, S/o.Jogi Raju, Hindu, Welder, D.No.48-6-21, Goleelapeta, Jagannaickpur, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో మరియు పిటిషన్‌లో 2వప్రతివాది/ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావాసమన్లు/ నోటీసులు పంపినను, మీరు తీసుకొనకుండాగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.04-09-2025 సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మరియు పిటిషన్ మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వై.భాస్కరరావు
ఎం.మోహనకుమార్
డోర్‌నెం.9-235, గోపికృష్ణ కాలనీ
తూరంగి, కాకినాడ
సెల్.9989154470

ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో కాకినాడ జిల్లా
H.M.O.P.161/2023

గంటా వీరన్న ..పిటిషనర్
మరియు
గంటా వరలక్ష్మి ...రెస్పాండెంట్
టు.
గంటా వరలక్ష్మి W/o.వీరన్న, D/o.అమలగంటి రాయుడు, కొత్తకాలనీ, వెదురుపాక, రాయవరం మండలం, తూ॥గో॥జిల్లా.

పిటిషనర్ తరుపున పబ్లికేషన్

పై నెంబరు కేసులో పిటిషనర్ అయిన గంటా వీరన్న ఆయన బార్య గంటా వరలక్ష్మి, రెస్పాండెంట్ అయిన మీ మీద పై కోర్టులో సెక్షన్ 13(1)(ఐఎ)(ఐబి) హిందూ వివాహ చట్టం ప్రకారం విడాకుల కొరకు కేసు దాఖలు చేసుకొన్నారు. మీరు సదరు కేసు వాయిదాలు హాజరు కాని కారణంగా ఈ పబ్లికేషన్ ఇవ్వడం జరిగింది. పై నెంబరు కేసు **ది.26-08-2025** తేదీ అయి ఉన్నది. కావున **ది. 26-08-2025** తేది **ఉదయం 10.30 ని॥లకు** మీరు గాని మీ తరుపున మీ అడ్వకేటు గాని పై కోర్టు నందు హాజరు కావలెను. లేనిచో మీకు పరోక్షంగా తీర్మాణం చేయుదురు అని ఇందుమూలంగ తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పి.మృత్యుంజయ రావు
అడ్వకేట్, నాగంపేట
పెద్దాపురం, కాకినాడ జిల్లా,
సెల్.9848113611

NOTICE
IN THE HONOURABLE COURT OF THE SPL. JFCM FOR PROH AND EXCISE COURT
OS.No.1085/2024

Between:
Godavarthi Sai Akhil ....Plaintiff
And:
The Service Delivery Coordinator - Field Service Operations (Wireline services), Baker Hughes Singapore Pte. & 2 others .... Defendants
To,
Defendant No.3:
Baker Hughes Singapore Pte rep. by The Service Delivery Coordinator, 276H+4JQ, Kakinada Industrial Area, Kakinada, Andhra Pradesh 533005

Please take notice in the above matter which was filed against you and others for realization of the salary dues. The matter stands posted to **04/09/2025** for your appearance either in person or through your Advocate at **10 A.M.** in the above court. If you fail to appear, the matter will be proceeded ex-parte in your absence.

Jaya Krishna Polubothu,
ADVOCATE, Vizianagaram
Cell: 93464 40716

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
A R B NO. 95 of 2025.

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Legal Officer, **KARIMNAGAR** Branch,
V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar.
...Disputant
VERSUS
Pedapudi Nageshwara Rao & Others
1. Pedapudi Nageshwara Rao S/o. Nookalu Age: 55years, Occ: Ch. Loco Insp. Mechanical, SC Railway, Bellampally, R/o. H.no. 2-10-561, Erth Raj Nilayam, Flat No.303, Yathraja Nilayam, Hunter Road, Hanamkonda.
2. Chandan Kumar S/o. Dharmaveer Prasad Age: 31years, Occ: LP (Goods) Electrical Dept. SC Railway, Bellampally, R/o. Vill Abdulhaichak, Po: Sonsa, P.S Rahui, Nalanda, Bihar, India – 803119
5. Chandra Sai Babu S/o. Ch. Joga Rao Age: 55years, Occ: TTI, Commercial Dept, SC Railway, Kazipet, R/o.H.no.H.No.2-23/B, Nandigama Padu Yatapaka, East Godavari, East Godavari, Andhra Pradesh, India - 507134
6. Ishwari Prasad Dehariya S/o. Amarlal Dehariya Age: 51years, Occ: LP (Goods), Electrical, SC Railway, Kazipet, R/o. Durga Nagar, Bharo Gunj, Mahamana Wada, Madhya Pradesh, India - 480661
... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **28-08-2025** for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
A R B NO. 151 of 2024.

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Legal Officer, KARIMNAGAR, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar.
...Disputant
VERSUS
HOSUR JAYARAM & Others
1. HOSUR JAYARAM S/o. Ananda Rao Age: 41years, Occ: Assistant Vice President Baroda Global Shared Services Bank Of Baroda, Hyderabad, R/o. H.no. Flat No. 201, Adithi Hights Azmath Nagar, Kalyanipuri, Uppal, Hydrabad.
3. KONARAGIRI PHANI SURYA LAKSHMI PAVAN KUMAR S/o. Venkateshwara Vara Prasad Babu Age: 38years, Occ: Process Developer, Gen Pact India Pvt. Ltd., Hyderabad, R/o. H.no. 1-46, Chinthalamori, Malikipuram, East Godavari.
4. KARTHIK KRISHNAN S/o. Chandra Sekhar Age: 45years, Occ: Prof. Relevant Technologies, Moulia Ali Secunderabad, R/o. H.no. Flat No. 302, Rukmini Enclave, MJ Colony, Mouli Ali, Secunderabad.
... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **28-08-2025** for your appearance On that day you have to appear in person at **11.00** A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR